# ★ సర్వసుందర నగరము ★

## రూపకము

శ్రీ కవికొండల వేంకటరావు, బి.ఏ.బి.ఎల్.,

ఇతివృత్తము : నాగర ప్రపంచము

### ఇందువచ్చు పాత్రలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఊహారావు | .... | యువకుడు. | ఓంకారిలిలీ | .... | మరోయువతి. |
| ఉపరిచరిణి | .... | యువతి. | ఇక్బల్ నారాయణ్ | .... | మరోయువకుడు. |
| ఓజప్రతాప్ | .... | ఊహారావు స్నేహితుడు. | శ్రేయశ్రీ | .... | ముదుసలిస్త్రీ |
| | | | శ్రీమాన్ | ... | ముసలిమగవాడు. |

### మొదటి రంగం

[ఇక్బల్ నారాయణ్ ఒక ఝంఝా మారుతమునకు వెనుకవచ్చే వడగళ్ళ దెబ్బకు జడిసి ఒక చిన్న గుడిసెలో దూరతాడు.]

ఇక్బల్ నారాయణ్ : అబ్బా! ఏమి పెనుగాలి! గాలివాన గాలిలా ఇట్టే వచ్చేసింది. అవిగో తెల్లగా వడగళ్ళు. ఆరుబయట నించుంటే రాళ్లుఅవి. ఇంట్లోంచిచూస్తూంటే పువ్వులు.

ఓంకారిలిలీ : ఎంతెంతవడగళ్లు! [ఆగుడిసెలోకే దూరుతూ] నీవు ఇందులోనే వున్నావా? ఎంతసేపట్నుంచి.

ఇక్బల్ : ఈగాలికే ఈమబ్బులే. నేనూ ఏదైనా తల దాచుకోనిస్తుందా అని ఇటూ అటూ చూస్తుంటే ఈ గుడిసె కానవచ్చింది.

ఓం : గుడిసెలో ఎవరూలేరు అదివఱలో ?

ఇక్బల్ : లేకేం! వారు నన్నుచూచి అటు వొదిగి వున్నారు. బహుశా చాలా పేదవాళ్ళ గుడిసె అని అనుకుంటాను ఇది. ఎటు చూచినా కంపే యీ పఱకూను.

ఓం : ఇప్పుడు?

ఇక్బల్ : ఇప్పుడు నీరాకవల్ల గులాబిసెంటు వాసన వేస్తూ వున్నది. ఇందలి వాతావరణమంతా!

ఓం : నామూలాన్నికాదు ఈసువాసన. ఇప్పుడు వీచిన పెనుగాలి వచ్చిన దిశగానుండి అని అనుకుంటాను. ఎదో పెద్దగు లాబి తోట పూసి పూసి వున్నది. దాని పరిమళ మనుకుంటాను ఇదంతా. మఱిన్నీ గుడిసెకప్పు చూచావుకాదు? "స్నో" పడ్డట్టు యావత్తూ తెలు పెక్కిపోయింది వడగళ్ళచేత.

ఇక్బల్ : నవనాగరికతతోకూడిన నీవు ఈ క్లిష్టపరిస్థితిలో నాకు దొఱకబట్టె బ్రతికిపోయాను. లేకుంటే ముక్కు మూసికొంటూ కూర్చోవలసివచ్చును.

ఓం : ఏం! అంత ఖర్మమే మొచ్చింది?

ఇక్బల్ : ఏమిటేమిటి? చుట్టూ పెంటపోగులు! పంది గోలాలు. చీడకుక్కలు. ఎడ్లదుమ్ములు చర్మాలు! రామ రామ. వీళ్ళు ఎలా కాపురం వుంటున్నారో ఇక్కడ!

ఓం : ఇదే దిక్కన్నట్టు మనమెలా ప్రవేశించామో వారు అలాగే ప్రవేశించి వుంటారు.

ఇక్బల్ : మనకీబాధ ఒక నిమేషము. వాళ్ళకి జన్మ జన్మేపీని. అని నా వూహా.

ఓం : ఒక నిమిషమైనా అరనిమిషమైనా వాళ్ళూ నిలవ నిస్తేనేగా మనం నిలిచింది!

[వాన తగ్గును]

ఇక్బాల్ : వాన తగ్గిపోయినట్టుంది. గాలి అణగిపోయినట్టుంది. ఆరుబయట రోడ్డు మటి పుచ్చుకుంటే మెఱుగు— ఏం? నీవు మటి నాతో రావు?

ఓం : నీతోనే వస్తాను పద! ఇంతకూ నీవు విశేషం శ్రమపడటం లేదు నాతో వుండి నా గాలి పీల్చినప్పటికీ నీవు. అప్పుడే ఎక్కడలేని చెమట్లు పోసేస్తున్నాయి నాకు మిక్కిలి యెక్కపోసి!

ఇక్బాల్ : ఇక్కడ విద్యుద్వీవన లేదు. నా చేరుమాలే అది అగుత!

ఓం : ఎందుకులే!— ఈ యింటివాళ్ళనుండి మనం సెలవు పుచ్చుకోనక్కఅలే?

ఇక్బాల్ : పుచ్చుకోను అక్కఅలేదు. అచ్చుకోను అక్కఅలేదు. వాళ్ళకు మన భాష తెలుస్తేగా పలుకరించడానికి? తాళమంటూ, తలుపంటూవుంటేగా వెడుతున్నామని విన్నపము సేయడానికి?

ఓం : అరుగో ఇంటిల్లిపాదీ ఎల్లా తొంగిచూస్తూవున్నారో మనల్ని దర్శించి మన మివలపడి సంతోషించేలా!

ఇక్బాల్ : ఈ పట్టణంలో ఒక టిలాంటి గుడిసె వున్నందుకు చాలా విచారిస్తున్నాను.

ఓం : నీవు కాబట్టి విచారిస్తున్నావు. వాళ్ళే లేకుంటే మనకు జోళ్ళు కుట్టేవాళ్ళేరీ?

## రెండవ రంగం

[వాయు విమానంమీద ఊహారావు, ఉపరిచరిణి]

ఉపరిచరిణి : అదిగో! చంద్రలోకము. దాని మీదకు మన మీపళంగా ఎగిరి దూకివేస్తేనో!

ఊహారావు : అది నిజమైన చంద్రలోకముకాదు. చేత చంద్రలోకము దాని మీదకు దూకావా అదే పోవడం అదే పోవడం. మళ్ళీ ఈలోకం చూడవు.

ఉప : అబ్బా! ఇదేమిటి ఇందులోకూడా నల్లులున్నాయి.

ఊహా : అవి భూమినుంచి వచ్చినవికావు. స్వేదజాలు.

ఉప : అంటే నీ చెమటనుంచో నా చెమటనుంచో అనా నీ అభిప్రాయం?

ఊహా : నీ చెమటనుండి అయివుంటే బంగారపు చెమట నుండి బంగారపు గుడ్లు పోసుకు పుట్టి వుండేవి! నా చెమటనుండే ఇది! [అని చంపి గిరాటేయును]

ఉప : చంపేశావు! ముండా నల్లిని భూమిమీదకు వదిలేస్తే!

ఊహా : అప్పుడు భూమిమీద మనం వున్నప్పుడు మనలను బాధించగలదు.

ఉప : అంచేత బాధ నివారణకోసం హత్యగావిస్తున్నావన్నమాట!

ఊహా : ఇలా చంపగా చంపగా గాని శాంతి కనిపించదు మనకు ఉపరిచరిణీ!— అప్పుడే ఎన్నిమైళ్ళు కడచి వచ్చినామో మనం! ఇందాకా భారతదేశం మీద ఉన్నవాళ్ళము ఇప్పుడప్పుడే అమెరికామీద వున్నాం

ఉప : పెట్రోల్ అయిపోవస్తూవుంది కాబోలు ఎంజిన్‌కు' పైలట్ వాయువిమానాన్ని క్రిందకు దింపేడు. ఈ క్రిందకు దిగడం అక్కర్లేకపోవునుగా ఇందాకా ఉపగ్రహం మీదకు దూకివుంటే? నీవే ఆదూకునుండి నన్ను ఆపేశావు.

ఊహా : నేనుకాదు! నల్లి!

ఉప : ఏది అది?

ఊహా : అట్లాంటిక్ మహాసముద్రంలో పడివుంటుంది.

ఉప : మహాసముద్రంలో పడివుంది కాబట్టి సరిపోయింది కాని, భూమి మీద పడివుంటే ప్రజల్ని ఎంతగా హింస పెట్టేదో?

ఊహా : కటకటా! నల్లిని గురించి అంతచేటు ఆలోచిస్తున్నావు? ఇక తోటి మానవుణ్ణి గురించి ఎంతగా విచారించావో?

ఉప : విచారము అంటే దుఃఖము అనేనా నీఅభిప్రాయము! దుఃఖమనేది నాకు లేదు నాకు రాదు. నల్లిని మహాసముద్రంలో పారేసి నాకు మహోపకారం కావించావు— దిగి చూడు వాయువిమానం ఎక్కడ ఆగిందో? భూమి మీదేనా ఆగుతా?

ఊహా : ఆఁ! భూమి మీదనే! నీవు దిగవలసినచోటనే!

ఉప : కొద్దిలో తప్పింది నాకు మోక్షం— తిరిగి తోలు మీద తోలు!

ఊహా : అనగా ?

ఉప : తిరుగ ఈకాలికి జోడు తొడుక్కోవలసి వస్తూంది నేలమీద అడుగుమోపి.

ఊహా : చంద్రలోకాన వుంటే జోళ్ళక్కర లేదను కున్నావా ?

ఉప : అక్కడ జోళ్ళు గొడారివాళ్ళు, ఇలాంటివాళ్ళు వుండరని ? నా ఊహ !

ఊహా : బాటలు ?

ఉప : బాటలూ వుండవు ?

ఊహా : అలా అయితే "రోమూ" నాస్తి "హోమూ" నాస్తి.

ఉప : ఏమో ! ఈ 'పైలట్' ఎంతో మంచివాడనుకున్నాను మనల్ని 'న్యూహారాస్' ఆలోకంలో కట్టుకొనిస్తాడను కున్నాను. ఉత్తి పిరికి పంద ! ఉపగ్రహం దరిదాపుకు వెళ్ళి వెనక్కు త్రిప్పేశాడు వాయువిమానాన్ని.

ఊహా : వాడు ధైర్యస్థుడే! నీవే పిరికి పందవు. నల్లి కుట్టిందని ఉలిక్కి పడ్డావు ! రేపట్నుంచి ముల్లు గ్రుచ్చుకుందని–ఊ– పలవరించేవు !

ఉప : ఈకబుర్లకేంలే! ముందీ నగరంలోగల మంచి హోటలుకు తీసుకువెళ్ళి సుష్టుగా భోజనం పెట్టు నాకు.

ఊహా : భోజనముకెప్పుడూ కొదవుండదు మనకు— పద ! జేబులో డాలర్లు గలగల లాడుతున్నంత సేపూ.

## మూడవ రంగం

[శ్రీమాన్, శ్రేయశ్రీ శ్రీరంగంలో శ్రీనివాసుని విగ్రహాన్ని సందర్శిద్దామని గుళ్ళోకి ప్రవేశిస్తూవుంటారు]

శ్రీమాన్ : వీడెవడే ? ఇలా తగులుకుంటూపోతూవున్నాడు కడజాతివాడల్లే వున్నాడు.

శ్రేయశ్రీ : ఆలాగేవున్నాడు ! వాడే అనుకుంటాను నా జబ్బనుకూడా రాసుకుంటూ పోయాడు.

శ్రీమా : వెనకాల మరెవరో వస్తూవున్నారు ?

శ్రేయ : ఆమె వాని పెళ్ళాం. మాలెత అయివుంటుంది.

శ్రీమా : శుచి శుభ్రత వీళ్ళకేం అక్కర్లేదనుకుంటాను. కొంచెం స్నానంచేసి వస్తేబాగుండును వీళ్ళీ గుళ్ళోకి.

శ్రేయ : అయినా దేవుడిక్కడే కలడని అనుకోవడం మన్దే తప్పు.

శ్రీమా : ఆలా అనకు. ముసలిదానవుకూడా అయివున్నావు ఇక్కడే ఏడీ తరాలు పులిహోరలూను— ఇప్పుడు మనం అదో ప్రపంచ సమాజంతో కలిసి మెలిసి వుండాలి. సాంఘిక మతలబులన్నీ తెలిసివుండాలి.

శ్రేయ : కడ కిదికూడా చూచిగాని చావము అనుకుంటాను.

శ్రీమా : నీ అదృష్టంకొద్దీ బ్రాహ్మణజన్మ ఎత్తావు కాబట్టి అందులోనూ అడియేం దాసోహం అంటూ నాతో మమైకంగా ఉండ నేర్చావుకాబట్టి ఆలాంటి వాపోత పోతూవున్నావు గాని, నీవే కడజాతి కులంలో పుట్టి వుంటే నన్ను పట్టుకు దిగలాగి మట్టిచేసి పారేసివుందువు వీపాటికి— ఆవిగ్రహమేనా శ్రీనివాసుల్ది ?

శ్రేయ : అదే, ఆరాయే. అది ఒక్కతీరుగా కదలకుండా మెదలకుండా వుంది. ఈమార్పు లెన్నికలిగినా ఈ మనుష్యులకే !

శ్రీమా : ఒక్క మనుష్యులకే అన్నమాటేమిటి ? దేవునకు మినహా చరాచర కోటి సమస్తానకు మార్పువచ్చి పడు తోంది. మనమింక తప్పుకుంటే మెఱుగు.

శ్రేయ : ఎక్కడకు తప్పుకోవడం. అంతా మానవ-కం చెలా చుట్టిముట్టివుంది ! పైకి ఎగిరిపోదామంటే కప్పు. కిందికి దిగిపోదామంటే తిన్నె !

శ్రీమా : మరి గతి !

శ్రేయ : దానికేముంది ? వీళ్ళందరితోపాటు భక్తి తాత్ప ర్యాలతోటి విగ్రహానికి మొక్కుకుంటూ వెనక్కు వెనక్కు నడిచిపోదాం !

శ్రీమా : ఏమి ? పురోగాములమైతే ?

శ్రేయ : విగ్రహం నుదుటికి తగిలి బొప్పి కడుతుంది.

శ్రీమా : మనకా బొప్పి? విగ్రహానికా?

[అని ముందుకుపోబోవును]

శ్రేయ : (వెనక్కు లాగుతూ) ఉండండి!_ ఎవరో ఎవర్నో ఈగుళ్ళో పిలుస్తున్నారు.

ఓం : ఏమోయి! ఇక్బల్ నారాయణ్! ఎక్కడ నీవు?

ఇక్బల్ : ఇక్కడ ఇక్కడ! ఓంకారిలిలీ! ఇటు చూడు!

శ్రీమా : అంటరానివాళ్ళే అనుకుంటే అన్యమతస్థులు కూడాను.

శ్రేయ : వారు అన్యమతస్థులో మనమతస్థులో?— ఇక్బల్ నారాయణ్ ఓంకారలిలీ— రెండూ రెండు విధాలగానూ ధ్వనిస్తున్నాయి.

ఓం : మనం నిన్నను తలదాచుకొన్న గుడిసెలోని కుటుంబం యావత్తూ ఈవేళ ఈ గుళ్ళోకి వచ్చి నిలిచివుంది.

ఇక్బల్ : మనలాగే వాళ్లూను. ప్రపంచసమాజాన్ని పెంపొందించే లక్ష్యం కలిగి ప్రవర్తిస్తూ వుండబోలు!

ఓం : అంటే జోళ్లూ గిళ్లూ మఱి నై

ఇక్బల్ : అందటూ ఆపనులు ఈపైని నేర్వవలసిందే!

ఓం : మనమీ సంఘంలో ఉపరిచరిణిని గాని ఊహారావును గాని కానము!

ఇక్బల్ : వాళ్లు పరాయివాళ్లలా తప్పించుకు తిరుగుతూండబోలు ఏ అమెరికాలో నైనా!

ఓం : అక్కడ మాత్రం నల్ల తెల్ల భేదం వుండదూ?

ఇక్బల్ : అయితే అంతకుమించిన మరో పట్నం ప్రవేశించి వుంటారు! వాళ్ళ ఆశయాలేవేటు. ఇవాళ ఇక్కడ వుంటారు రేపు చంద్రలోకంలో వుంటారు.

శ్రీమా : నాయనా! చంద్రలోకమంటున్నావు. అక్కడికి నన్ను తీసుకువెడుదు నీకు మహాపుణ్యం వుంటుంది. అక్కడిదంతా అమృతమేనట!

శ్రేయ : అమృతమే అయితే ఆకలిదప్పికలుండవు. ముదిమి వుండదు. నేనూ వస్తానుమీతో!

ఇక్బల్ : ఆకలి చంపుకు?

ఓం : ఉండండి! ముందు ఇతగాణ్ణి నన్ను ఈ గుడి ఆవలకు పోనివ్వండి! ఇక్కడి కంపు కశ్మలం భరించలేకుండా వున్నాను. నిన్నను గుడిసె ఎలావుందో ఈరోజున గుడి ఆలాగుంది.

## నాల్గవ రంగం

ఓజప్రతాప్ (బ్రహ్మాండంగా బుల్డోజరు నడిపిస్తూ పాట—)

ఓజప్రతాప్ :

గుళ్ళూ గుడిసెలు
ఏకం!
చంద్రుడు ఇంద్రుడు
ఏకం!


### ఎవరికైనా సరే

—:o.—

ఉరుములు - మెరుములు వీని రహస్యం ఏమిటి? అవి ఇంద్రుని రథచక్ర ఘోషలా? ఇంద్ర చాపంయొక్క తళతళలా? అవేవీ కావు.

అవి ఏమిటో మీకు తెలుసుకోవాలని ఉంటే, వాని హేతువుని గురించిన విజ్ఞానం కావాలంటే, శ్రీ వేమరాజు భానుమూర్తి గారు రచించిన ఉరుములు - మెరుములు అను వ్యాసం చదివితే సులభంగా బోధపడుతుంది.

రెండణాల పోస్టు బిళ్ళ ఆంధ్ర మహిళ మేనేజరుగారికి (మైలాపూరు, మద్రాసు) పంపిస్తే, ఆ ప్రతి మీకు అందుతుంది.

# సర్వసుందర నగరము

ఇది ఆకలితీర
  పదిలం !
బుల్‌డోజరు నడిపించేం !
ట్రాక్టర్లే విడిపించేం !
పండించేం వలసినంత !
ఇది ఆకలి తీరే
  సుదినం !
చెమటనుఓడ్చే రయితు దే
కమతం బీడైనుంచి ;
రయి తేవర్ణమువాడైనా
రాణించే డీనుంచి !
ఎవనిమడీ వానిదె యిక,
పాడిపంట పరిఢవిల్ల ;
అవనినవే సరిపోవలె !
తపుడొకనికి, తండులంబు
మఱియొకనికి మర్యాదా ?
మఱి మఱి మఱి
లెండూ ! కూడా
రండు ! నాకూడా
రండు !
సాంఘిక సమాన అంటె
దుంగలెత్తు టొకనివంతు
దొరతన మింకొకనివంతు
కాదు ! కాదు !
సరిపోవు సంపదసిరి
మనమంతా శ్రమపడితే !
భ్రమగాదిది !
ఆకలితీరా అన్నం
చాకలి తెచ్చిన మడత
నిత్యంబుంటేచాలు !
నగరం వేరే వలదు !

నాగరీకమ టెకద్దు !
రండు ! రండు నాకూడా !
లెండు ! లెండు ! మేల్కొండు !

ఓం : ఆపాట ఓజప్రాతాప్‌ది లాగుంది.

ఇక్బల్ : పాటేకాదు. పాటుకూడా అతనిదే. ఏలా నడిపించాడో బుల్‌డోజరు !

ఓం : "ఆ జోడు బాగుంది. ఎన్నుకుందాం" అనేలా బజ్

ఇక్బల్ : అసలు మనము తలదాచుకొన్న గుడిసెలేలేవు నేడు. వారూ ఓజప్రతాప్ కృషిలోనే నిమగ్నులై యున్నారు.

ఓం : ఇదిగో ఉపరిచరిణి, ఊహారావు వాయు విమానం ఇప్పుడే దిగినట్టున్నారు.

ఊహా : ఏమిటి ? మేము వాయువిమాన పర్యటనము పూర్తి చేయకుండానే భారతఖండ మంతటా పెద్ద మార్పు వచ్చింది.

ఉప : ఇదంతా ఊహారావు సంకల్పము !

ఊహా : మఱి పాటలుండవు. ఊహాలూ వుండవు.

ఇక్బల్ : ఇలా ట్రాక్టర్లు బుల్‌డోజర్లు మానవజాతిమధ్య తిరుగుతూవుంటే ఇట్టె మనకో సర్వసుందరనగరం తయారు కావచ్చు— అరుగో ! శ్రీమాన్, శ్రేయశ్రీ పూర్వాచార పరాయణు లిటువస్తున్నారు. వారే మనేరో ?

శ్రేయ : మేము మాత్రం ఏమంటాం ! తథాస్తు అంటాం !

ఓజప్ర : అయితే పాడండి నాతో ! అందఱు పాటు పడండి నాతో

"గుళ్ళూ గుడిసెలు
ఏకం—"

